



# కరపత్రం

SINCE 2014

ఆదివారం మే 04 2025 సంపుటి :0 సంచిక :201 - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ పేజీలు :4


## తెలంగాణలో నాలుగు రోజులు వానలే.. హెచ్చరించిన వాతావరణశాఖ..!



తెలంగాణలో ఓ వైపు ఎండలు దంచికొడుతున్నాయి. అదే సమయంలో మరికొన్ని జిల్లాల్లో ఈదురుగాలులతో వర్షాలు కురుస్తున్నాయి. దాంతో రాష్ట్రంలో భిన్న వాతావరణం ఏర్పడుతున్నది. పొద్దంతా ఎండలు దంచికొడుతుండగా.. సాయంత్రం ఒక్కసారిగా వాతావరణం మారిపోయి వర్షం కురుస్తున్నది. మరో రాబోయే రెండురోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతల్లో పెద్దగా మార్పులు ఉండవని..

2 లో

# కొత్త రేషన్ కార్డులు, సన్నబియ్యం.. తెలంగాణలో రేషన్ పండగ..

తెలంగాణలోని రేషన్ షాపుల్లో పండగ వాతావరణ నెలకొంది. ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు.. అలాగే లబ్దిదారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్న సంగతి తెలిసిందే. ప్రభుత్వం దశల వారీగా అర్హులకు కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తోంది. దీంతో లబ్దిదారుల సంఖ్య పెరగడంతో సన్నం బియ్యం సప్లై కూడా నెలనెలకు పెరుగుతోంది.

రాష్ట్రంలో కొత్తగా 11లక్షలకు పైగా లబ్ధిదారులు చేరారు. పాత కార్డుల్లో అదనంగా 10 లక్షల 12 వేల 199 పేర్లు నమోదయ్యాయి. వీరి చేరికతో రాష్ట్రంలో లబ్ధిదారుల సంఖ్య రెండు కోట్లు దాటింది. 31 వేల కుటుంబాలు అర్హులుగా గుర్తించింది ప్రభుత్వం.

నెలనెలకు పెరుగుతోన్న లబ్ధిదారుల సంఖ్యతో సన్నం బియ్యం సప్లై పెరుగుతోంది. జనవరిలో లక్షా 79 వేల 175 టన్నుల బియ్యం పంపిణీ చేయగా..ఫిబ్రవరిలో లక్షా 79 వేల 723 టన్నులు. మార్చిలో లక్షాల 80 వేల 5 టన్నుల బియ్యం సరఫరా చేయగా..మేలో కోటి 80 లక్షల టన్నులకు చేరింది.



## ధాన్యం దిగుబడిలో దేశంలోనే తెలంగాణ టాప్: మంత్రి ఉత్తమ్



ధాన్యం దిగుబడిలో దేశంలోనే తెలంగాణ మొదటి స్థానంలో ఉందని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు.

రైతుల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న సానుకూల వైఖరికి ధాన్యం దిగుబడే

2 లో

## ఉగ్రవాదులు, వారి మద్దతుదారులపై కఠిన చర్యలు: పహల్గాం దాడిపై మోదీ వ్యాఖ్యలు

ఉగ్రవాదులు, వారికి మద్దతిస్తున్న వారిపై నిర్ణయాత్మక చర్యలు తీసుకుంటామని ప్రధాని మోదీ పునరుద్ఘాటించారు.

ఢిల్లీ: ఉగ్రవాదం మానవాళికి అతిపెద్ద ముప్పు అని ప్రధాని మోదీ అన్నారు. దాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. భారత పర్యటనలో ఉన్న అంగోలా అధ్యక్షుడు జువా లోరెన్సోతో ప్రధాని మోదీ భేటీ అయ్యారు. అనంతరం వీరిద్దరూ కలిసి సంయుక్త మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా పహల్గాం ఉగ్రదాడి ఘటనను మోదీ ప్రస్తావించారు.

2 లో



# పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం

పేదోడి ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ ఏడాది రూ.22వేల కోట్లతో 4.50 లక్షల ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తామని ప్రకటించారు. పైలట్ గ్రామాల్లో ఇళ్ల నిర్మాణం చురుగ్గా జరుగుతోందని అన్నారు. మిగిలిన గ్రామాల్లో లబ్ధిదారుల ఎంపిక కొద్ది రోజుల్లోనే పూర్తి చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్స్ లో శిక్షణ పొందిన అసిస్టెంట్ ఇంజనీర్లకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శనివారం సర్టిఫికెట్లు అందజేశారు. హౌసింగ్ కార్పొరేషన్‌లో 350 మంది ఔట్ సోర్సింగ్ అసిస్టెంట్ ఇంజనీర్లను తెలంగాణ ప్రభుత్వం నియమించింది. హౌసింగ్ అసిస్టెంట్ ఇంజనీర్లకు ఆరు రోజులపాటు అధికారులు శిక్షణ ఇచ్చారు. శిక్షణ పూర్తి చేసుకున్న అసిస్టెంట్ ఇంజనీర్లకు సర్టిఫికెట్లు-అందజేశారు. అలాగే స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో 21 మందికి ప్రభుత్వం పదోన్నతులు కల్పించింది. గ్రేడ్ -2లో పనిచేస్తున్న10 మంది సబ్ రిజిస్ట్రార్లను గ్రేడ్-1కి, సీనియర్ సహాయకులుగా పనిచేస్తున్న 11 మందికి గ్రేడ్-2 పదోన్నతులు కల్పించింది. పదోన్నతులు పొందిన ఉద్యోగులకు సర్టిఫికెట్లను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అందజేశారు. ఈ సందరభంగా మంత్రి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లలో ఎక్కడ అవినీతి జరిగినా సహించేది లేదన్నారు. అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తామన్నారు.

పేజి 2లో




అవినీతికి చోటు లేకుండా కఠిన చర్యలు

పేదలకే ఇళ్లు దక్కేలా చూసే బాధ్యత మీదే

యువ ఇంజనీర్లకు మంత్రి పొంగులేటి సూచన

## హామీలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

కులగణన అంతా తప్పుల తడక వ్యవహారం

మండిపడ్డ ఎంపి డికె అరుణ



2 లో

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఏ హామీలు కూడా పూర్తి స్థాయిలో అమలు కావడం లేదని మహబూబ్‌నగర్ బీజేపీ ఎంపీ డీకే అరుణ అన్నారు. శనివారం మహబూబ్‌నగర్ జిల్లా బీజేపీ పార్టీ కార్యాలయంలో ఎంపీ డీకే అరుణ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ..ప్రజల ఆకాంక్ష మేరకు బీజేపీ ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు.

## గొర్రెల స్కామ్

నిందితులను వదలం: సీతక్క





గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో స్కీముల పేరుతో స్కాములు చేసిన వారిని వదలమని మంత్రి సీతక్క హెచ్చరించారు. గొర్లు, చేపల పథకంలో సహా ఎందులో అవినీతి జరిగినా వదలమని అన్నారు. శనివారం కొత్తగూడ మండలం బత్తులపల్లిలో మంత్రి సీతక్క పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడారు.

2 లో

## నరేగా పని దినాలను 6.5 కోట్లకే పరిమితం చేయడంపై హరీశ్‌రావు ఆగ్రహం



హైదరాబాద్ : రాష్ట్రానికి మంజూరైన నరేగా పని దినాలను కేంద్ర ప్రభుత్వం సగానికి తగ్గించడం శోచనీయం అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. 2024-25లో 12.22 కోట్ల పని దినాలను మంజూరు చేసింది. ఈ ఏడాది 6.5 కోట్ల పని దినాలకే పరిమితం చేసింది. రేవంత్ రెడ్డి 42 సార్లు ఢిల్లీకి చక్కర్లు కొట్టినా సాధించిందేమీ లేదు అని హరీశ్‌రావు మండిపడ్డారు.

కాంగ్రెస్, బీజేపీకి చెరో 8 మంది ఎంపీలున్నా ప్రయోజనం లేదు. తెలంగాణకు జరిగే అన్యాయంపై స్పందించకపోవడం దుర్మార్గం. 4 నెలలుగా ఉపాధి హామీ కూలీలకు వేతనాలు చెల్లించడం లేదు. వారి జీవితాలతో ప్రభుత్వం ఆడుకుంటున్నది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నాయి. కేంద్రం వెంటనే నరేగా పని దినాలను పెంచాలి. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే 4 నెలల జీతాలు చెల్లించాలి అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

## హైదరాబాద్-విజయవాడ మధ్య ఆరులైన్ల రహదారికి ప్రయత్నాలు!: కిషన్‌రెడ్డి



2 లో

మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రోడ్ల నిర్మాణం వేగవంతమైందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. గత పదేళ్లుగా జాతీయ రహదారులను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్‌తో ఆలస్యం

సన్నం బియ్యం పంపిణీపై మంత్రి పొన్నం వెల్లడి

హిమాయత్ నగర్‌లో బియ్యం పంపిణీ ప్రారంభించిన మంత్రి



2 లో

ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ వల్లే హైదరాబాద్‌లో రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ ఆలస్యమైందని హైదరాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం హిమాయత్ నగర్ ఆదర్శ బస్తీలో పౌరసరఫరాల దుకాణం 602లో లబ్ధిదారులకు సన్న బియ్యం ఆయన సన్న బియ్యం పంపిణీ చేశారు. అనంతరం నారాయణగూడ గాంధీ కుటీర్ వద్ద సన్న బియ్యం లబ్ధిదారుడు ఇంట్లో భోజనం చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ.. భారతదేశంలో మొదటిసారి ధనవంతుడు, పేదవాడు అనే తేడా లేకుండా.. అందరూ సన్న బియ్యం తినాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఉగాది పండగ నుంచి సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిందని తెలిపారు. రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మక నిర్ణయమని.. ఈ పథకం పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతోందన్నారు.

## సిసి రోడ్ నిర్మాణ పనులు ప్రారంభం



**కరపత్రం ప్రతినిధి చిన్న శంకరంపేట మండలం మే 3 మెదక్ జిల్లా**
చిన్న శంకరంపేట మండలం గజగట్లపల్లి గ్రామంలో సిసి రోడ్ నిర్మాణ పనులను కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా రూ.10 లక్షల నిధులు మంజూరు కాగా కాంగ్రెస్ పార్టీ నాయకులు పనులు ప్రారంభించారు. గత ప్రభుత్వం మాటల ప్రభుత్వమని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి నిధులు కేటాయిస్తుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శేఖర్ నాయకులు ప్రవీన్,రాఘవులు, దశ గౌడ్, వెంకటయ్య, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నూతన జిల్లా కోర్టు భవన సముదాయం పరిశీలన



కరుణాకర్ మల్లిగారి,కరపత్రం ప్రతినిధి
పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేడిపల్లి లో నూతన జిల్లా కోర్టు భవన సముదాయాన్ని శనివారం రోజున పరిశీలించిన మల్కాజిగిరి కోర్టు జిల్లా న్యాయమూర్తి శ్రీదేవి,అదనపు జిల్లా న్యాయమూర్తి రఘునాథ్ రెడ్డి,జిల్లా సివిల్ జూనియర్ న్యాయమూర్తి శ్రీకాత్.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు,మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పేద మధ్యతరగతి ప్రజలను లక్ష్యంగా చేసుకొని అమలు చేస్తున్నదే తెలంగాణ ప్రభుత్వ పథకాలు



**మహేందర్ కూరపాటి, కరపత్రం ప్రతినిధి**
కూకట్పల్లి తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఏ పథకమైన పేద మధ్యతరగతి ప్రజలను లక్ష్యంగా చేసుకొని అమలు చేస్తున్నదేనని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ పేర్కొన్నారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో మన కాంగ్రెస్ ప్రభుత్వం మూడు కోట్ల మందికి సన్న బియ్యం అందించడం గొప్ప సాహసోపేత నిర్ణయం అని కొనియాడారు. నియోజకవర్గ పరిధిలోని బేగంపేట ప్రకాష్ నగర్ లో శనివారం విశాల్ సుదం కోఆర్డినేటర్ ఆధ్వర్యంలో రమేష్ సన్న బియ్యం పథకాన్ని లబ్ధిదారులకు స్థానిక నాయకులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమాన్ని జోడు గుర్రాల్లా భావిస్తూ ప్రభుత్వ పథకాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు దగ్గర్నుంచి కులగణన చేపట్టడం వరకు రేవంత్ రెడ్డి దేశానికి ఆదర్శంగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్, టోచర్ ,నర్సింగ్ రావు ,అరుణ్, పర్వేజ్ ,మోయిజ్, కరుణాకర్, బాల తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ ఎస్ కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేసిన ర్యాకల శ్రీనివాస్



**యాదాద్రి భువనగిరి జిల్లా (మే.03) కరపత్రం ప్రతినిధి**
భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామానికి చెందిన గుండెగల్ల ఆంజనేయులు అకాల మరణం చెందారు.విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ జిల్లా నాయకులు,ఆర్ ఎస్ కే ఫౌండేషన్ అధినేత ర్యాకల శ్రీనివాస్ మృతుని నివాసం వద్దకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,తన వంతు సహాయంగా రూ.5000/-వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.భవిష్యత్తులో ఆ కుటుంబానికి అండగా ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,యువకులు పాల్గొన్నారు

## ధాన్యం దిగుబడిలో దేశంలోనే తెలంగాణ టాప్: మంత్రి ఉత్తమ్

మొదటిపేజీ తరువాయి
హనుమకొండ: ధాన్యం దిగుబడిలో దేశంలోనే తెలంగాణ మొదటి స్థానంలో ఉందని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. రైతుల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న సానుకూల వైఖరికి ధాన్యం దిగుబడే నిదర్శమని చెప్పారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నీటిపారుదల, పౌరసరఫరాల శాఖలపై హనుమకొండ కలెక్టరేట్‌లో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. రేషన్ దుకాణాల్లో సన్నబియ్యం పంపిణీని చరిత్రాత్మక అంశంగా పేర్కొన్నారు.
సన్నబియ్యం పంపిణీకి మించిన సంక్షేమ పథకం మరొకటి లేదన్నారు. అర్హులైన పేదలందరికీ ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తామని తెలిపారు. దేవాదుల ప్రాజెక్టు పూర్తి చేయాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని చెప్పారు. తాము అధికారంలోకి వచ్చాక నీటిపారుదల శాఖను ప్రక్షాళన చేస్తున్నట్లు తెలిపారు. ఈ శాఖలోని అన్ని సమస్యలను రెండేళ్లలో అధిగమిస్తామన్నారు. సీతమ్మసాగర్‌కు 68 టీఎంసీల గోదావరి జలాలు కేటాయించామన్నారు. కేంద్రంతో అనేక సార్లు చర్చించి నీటి వాటాను దక్కించుకున్నట్లు ఉత్తమ్ తెలిపారు.చ

## హైదరాబాద్-విజయవాడ మధ్య ఆరులైన్ల రహదారికి ప్రయత్నాలు!: కిషన్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి
హైదరాబాద్: మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రోడ్ల నిర్మాణం వేగవంతమైందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. గత పదేళ్లుగా జాతీయ రహదారులను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. తెలంగాణ 33 జిల్లాల్లో 32 జిల్లాల నుంచి జాతీయ రహదారులు వెళ్తున్నట్లు చెప్పారు.
"రోడ్లు అభివృద్ధి చెందినప్పుడే పెట్టుబడులు వస్తాయి. రహదారుల అనుసంధానం అన్నిటికంటే ముఖ్యమైనది. అందుకే వాజ్‌పేయీ హయాంలో ఎన్డీయే ప్రభుత్వం 'స్వర్ణ చతుర్భుజి' పథకాన్ని తీసుకొచ్చింది. 2004లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం దానిని నిలిపివేసింది. రోడ్ల నిర్మాణంపై రూ.లక్షల కోట్లు ఎందుకని ఆనాడు విమర్శించారు. 2014లో తెలంగాణలో 2,500 కి.మీ మేర జాతీయ రహదారులు ఉండేవి. పదేళ్ల తర్వాత అవి 5,200 కిలోమీటర్లకు చేరుకున్నాయి.
తెలంగాణలో రింగ్ రోడ్ల అభివృద్ధి జరుగుతోంది. అనుసంధానం కోసం మోదీ ప్రభుత్వం ఎక్కువ నిధులు ఖర్చు పెడుతోంది. పెట్టుబడులు వచ్చే అవకాశం ఉన్న అన్ని ప్రాంతాలకు రహదారులు నిర్మిస్తున్నాం. హైదరాబాద్-శ్రీశైలం మధ్య ప్రయాణ సమయం తగ్గించేలా రోడ్ల నిర్మాణం చేపడుతున్నాం. హైదరాబాద్-విజయవాడ మధ్య ఆరు లైన్ల రహదారికి యత్నిస్తున్నాం" అని కిషన్‌రెడ్డి తెలిపారు.

## ఉగ్రవాదులు, వారి మద్దతుదారులపై కఠిన చర్యలు: పహల్గాం దాడిపై మోదీ వ్యాఖ్యలు

మొదటిపేజీ తరువాయి
"ఉగ్రవాదం మానవాళికి అతిపెద్ద ముప్పు. పహల్గాం దాడి నేపథ్యంలో సీమాంతర ఉగ్రవాదంపై భారత్ చేస్తున్న పోరాటానికి అంగోలా మద్దతు పలికింది. అందుకు ఆ దేశానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఉగ్రవాదులు, వారికి మద్దతు ఇచ్చేవారిపై కఠినమైన, నిర్ణయాత్మక చర్యలు తీసుకోవడానికి మేం కట్టుబడి ఉన్నాం" అని మోదీ పునరుద్ఘాటించారు.
పాక్‌కు మరో షాక్.. ఆ దేశం నుంచి దిగుమతులపై నిషేధం
ఇటీవల బిహార్‌లో జరిగిన కార్యక్రమంలోనూ మోదీ పహల్గాం దాడి గురించి ప్రస్తావిస్తూ గట్టి హెచ్చరికలు చేసిన సంగతి తెలిసిందే. "పహల్గాం ఉగ్రదాడి వెనక ఉన్నవారు.. కుట్రలో భాగమైన వారికి ఊహకందని రీతిలో శిక్ష విధిస్తాం. ప్రతి ఉగ్రవాదిని గుర్తించి, ట్రాక్ చేసి, శిక్షిస్తామని యావత్ భారతీయులకు హామీ ఇస్తున్నా" అని అన్నారు.
ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లా పహల్గాంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన బైసరన్‌లో ముష్కరులు మారణహోమానికి పాల్పడిన సంగతి తెలిసిందే. సైనిక దుస్తుల్లో వచ్చినవారు పర్యాటకులను చుట్టుముట్టి అతి సమీపం నుంచి కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 25 మంది పర్యాటకులు, ఓ కశ్మీరీ యువకుడు ప్రాణాలు కోల్పోయారు.

## పాక్‌పై భారత్ కఠిన చర్యలు.. అన్ని రకాల మెయిల్స్, పార్సిళ్ల ఎక్స్ఛేంజీ నిలిపివేత



ఇంటర్నెట్ డెస్క్: పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత్ పాకిస్థాన్‌పై దౌత్య, వాణిజ్య పరమైన పలు కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా పాక్‌కు మరో షాక్ ఇచ్చింది. ఆ దేశం నుంచి వాయు, ఉపరితల మార్గాల ద్వారా భారత్‌కు వచ్చే అన్ని రకాల మెయిల్స్, పార్సిళ్ల ఎక్స్ఛేంజీ నిలిపివేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఆ దేశం నుంచి భారత్‌కు వచ్చే అన్ని ప్రత్యక్ష, పరోక్ష దిగుమతులపై నిషేధం విధించిన అనంతరం ఈ నిర్ణయాన్ని వెల్లడించింది.
మరోవైపు, పాకిస్థాన్‌తో సముద్ర రవాణా మార్గాలను భారత్ మూసివేసింది. ఆ దేశ జెండాతో ఉన్న ఓడలు భారత పోర్టుల్లోకి రాకుండా కేంద్రం నిషేధం విధించింది. ఈ ఆంక్షలు తక్షణమే అమల్లోకి వస్తాయని వెల్లడించింది. అటు భారత ఓడలు కూడా పాక్ పోర్టుల్లోకి వెళ్లకూడదని స్పష్టం చేసింది. ఇప్పటికే పాక్ విమానాలకు మన గగనతలాన్ని మూసివేసిన సంగతి తెలిసిందే. అంతే కాకుండా పాకిస్థాన్‌కు ఎలక్ట్రానిక్స్, ఈ-కామర్స్ వస్తువుల ఎగుమతిని పరిమితం చేయాలని భారత్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. వాటిపై ఆంక్షలు విధించే దిశగా యోచన చేస్తున్నట్లు సమాచారం.
పాక్‌కు మరో షాక్.. ఆ దేశం నుంచి దిగుమతులపై నిషేధం
పహల్గాం లో ఏప్రిల్ 22న పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన పాశవిక దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోవడంతో భారత్ ఈ చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా మొదట సింధూ జలాల ఒప్పందం అమలును నిలిపివేయడంతో పాటు పాక్ పౌరులు తక్షణమే భారత్‌ను విడిచివెళ్లాలని ఆదేశించింది. దాయాది దేశంపై ఆర్థిక దాడులకూ ప్రణాళికలు రచిస్తోంది. ఎఫ్ఏటీఎఫ్ గ్రే లిస్టులోకి మళ్లీ పాకిస్థాన్‌ను తీసుకువచ్చేలా చేయడం అందులో ఒకటి కాగా.. పాకిస్థాన్‌కు సహాయ ప్యాకేజీ ప్రకటించిన అంతర్జాతీయ ద్రవ్య నిధిపై ఒత్తిడి పెంచడం మరొకటి. ఈ రెండింటిలో భారత్ విజయం సాధిస్తే.. అది పాకిస్థాన్‌కు శరాఘాతమే

## పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం

మొదటిపేజీ తరువాయి
ఇందిరమ్మ ఇండ్లు సక్సెస్ కావాలంటే యువ ఇంజినీర్ల పాత్ర కీలకమన్నారు. ఇందిరమ్మ ఇండ్లకోసం శిక్షణ పూర్తిచేసుకున్న 390 మందియువ అసిస్టెంట్ ఇంజనీర్లంతా ఇందుకు కృషి చేయాలని అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలా? ఇతర పార్టీలా అన్ని పార్టీల వారికి.. అర్హులైన పేదలకే ఇండ్లు ఇవ్వాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లు పేదవారికి అందాలంటే అది పేద కుటుంబాల నుంచి వచ్చిన యువ ఇంజనీర్లకే తెలుసన్నారు. ఎవరూ ప్రలోభాలు పెట్టినా డబ్బుకు ఆశపడొద్దని హెచ్చరించారు. 600 చదరపు మీటర్లు లోపే ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవాలని.. ఎక్కు జాగలో ఇళ్లు కడితే తర్వాత వచ్చే డబ్బులు ఇవ్వబోమన్నారు.
మొత్తం నాలుగు దశల్లో నిధులు విడుదల అవుతుందన్నారు పొంగులేటి. గ్రౌండ్ లెవల్ లో ప్రతి ఇంటిని పరిశీలించే బాధ్యత యువ ఇంజనీర్లదేనన్నారు. ప్రతి సోమవారం అర్హులకు ఇందిరమ్మ ఇండ్ల నిధులు రిలీజ్ చేస్తామన్నారు. డబ్బులు రిలీజ్ చేశాక ప్రతి ఇంటిని పరిశీలిస్తామని చెప్పారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్‌తో ఆలస్యం

మొదటిపేజీ తరువాయి
ఎన్నికల కోడ్ వల్ల ఏప్రిల్ నెలలో సన్న బియ్యం పంపిణీ చేయలేదన్నారు. ఈ నెల ఒకటో తేదీ నుంచి హైదరాబాద్‌లోని 653 రేషన్ షాపులలో సన్న బియ్యం పంపిణీ ప్రారంభించామని తెలిపారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని చెప్పారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నామని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలుగా రేషన్ కార్డులు ఇవ్వలేదని.. కనీసం మార్పులు చేర్పులు కూడా చేయలేదని విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం కుల గణన సర్వే, ప్రజా వాణి అప్లికేషన్, రెగ్యులర్‌గా ఎమ్మార్వో ఆఫీస్‌ల నుంచి వచ్చిన అప్లికేషన్‌ల ద్వారా రేషన్ కార్డులు ఇచ్చే పక్రియ జరుగుతుందన్నారు. హైదరాబాద్ సమగ్ర అభివృద్ధిపై ముందుకు వెళ్తామన్నారు. హైదరాబాద్ ప్రజలు ఈ సన్న బియ్యం పథకాన్ని ఉపయోగించుకొని ఈ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, యువ వికాసం పథకం ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు.

## హామీలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

మొదటిపేజీ తరువాయి
కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కులగణన తప్పుడు కులగణన అని విమర్శించారు. కేవలం ఎన్నికల కోసమే కులగణన అనే మాట మాట్లాడారని చెప్పారు. ప్రజల విశ్వాసాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కోల్పోయిందని ఎంపీ డీకే అరుణ విమర్శించారు. మొట్టమొదటి కులగణన 1931లో జరిగిందని ఎంపీ డీకే అరుణ గుర్తుచేశారు. ముస్లింలని బీసీ జాబితాలో చేర్చడం అంటే నిజమైన బీసీలను మోసం చేయడమేనని అన్నారు. 2026లో డీ లిమి-టె-షన్‌కి వెళ్తున్నామని అన్నారు. బీసీలు, ఓసీలకు నిజమైన న్యాయం చేసేది కేవలం ప్రధానమంత్రి నరేంద్రమోదీ మాత్రమేనని చెప్పారు. జనగణనతో పాటు- కులగణన చేయడం ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ఒక గొప్ప సంకల్పమని అన్నారు. పార్టీలకు సంబంధం లేకుండా ప్రతి ఒక పేద కుటు-ంబానికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వాలని కోరారు. ఎమ్మెల్యేలతో పాటు-గా ఎంపీలకు కూడా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో కోటాను కల్పించాలని.. ఈ విషయంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి లేఖ రాస్తానని ఎంపీ డీకే అరుణ వెల్లడించారు.

## గొర్రెల స్కామ్ నిందితులను వదలం: సీతక్క

మొదటిపేజీ తరువాయి
గొర్రెల పంపిణీ స్కీములో డబ్బులు తీసుకున్న వారిని ముక్కుపిండి వసూల్ చేస్తామని అన్నారు. తమ ప్రభుత్వంలో ఈ గొర్రెల పథకాన్ని వినుత్నగా అమలు చేస్తామని ప్రకటించారు. రామప్ప వరల్డ్ హెరిటేజ్ కాబట్టి ప్రపంచ దేశాల సుందరీమణులను ఆహ్వానిస్తున్నామని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

## తెలంగాణలో నాలుగు రోజులు వానలే.. హెచ్చరించిన వాతావరణశాఖ..!

మొదటిపేజీ తరువాయి


ఆ తర్వాత గరిష్ఠ ఉష్ణోగ్రతలు స్వల్పంగా తగ్గుతాయని వాతావరణశాఖ తెలిపింది. అదే సమయంలో రాబోయే నాలుగు రోజులు రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ క్రమంలో పలు జిల్లాలకు ఆరెంజ్, మరికొన్ని జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.
శనివారం భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని చెప్పింది. ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. అలాగే, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ వానలు పడుతాయంటూ ఎల్లో హెచ్చరిక జారీ చేసింది. ఆదివారం రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట జిల్లాల్లో ఈదురుగాలులతో కూడిన వానలు పడే అవకాశాలున్నాయని వివరించింది.
అలాగే, మంచిర్యాల, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మల్కాజ్‌గిరి, నాగర్ కర్నూల్, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వానలు పడే సూచనలున్నాయని చెప్పింది. ఈ నెల 5న ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయంటూ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. అలాగే, మంగళవారం రాష్ట్రంలోని పలు జిల్లాల్లోనూ వానలు కొనసాగుతాయంటూ ఆయా పలు జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో అలెర్ట్‌ని జారీ చేసిందని హైదరాబాద్ ప్రాంతీయ వాతావరణ కేంద్రం.

# వక్ఫ్ సవరణ చట్టం పై అపోహ,అనవసర ఆందోళనల వల్ల పేద ముస్లింల కు తీవ్ర అన్యాయం ...

కరపత్రం ప్రతినిధి ప్రతినిధి మే 3

- వక్ఫ్ సవరణ బిల్లుతో మైనారిటీ మహిళలు, చట్టపరమైన వారసులకు హక్కులు...
- మైనారిటీలోని అన్ని వర్గాలపేదల అభ్యున్నతి..
- ఒకే చట్టం, న్యాయం, రాజ్యాంగం వర్తించకుండా వక్ఫ్ కి సర్వ హక్కులు ధారబోసిన కాంగ్రెస్...
- వక్ఫ్ పై సవరణలుతెచ్చి ఎన్నో ఏళ్ల నిరీక్షణకు తెరదించిన మోడీ సర్కార్..
- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి , సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర...

కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన వక్ఫ్ సవరణ చట్టంపై కొందరు అపోహతో ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం విచారకరమని , అన్యాయానికి గురవుతున్న నిరుపేద ముస్లింలకు న్యాయం చేయడానికి మోడీ ప్రభుత్వం వక్ఫ్ పై సవరణలు చేపడితే ఆ విషయంలో కొంతమంది పనిగట్టుకొని ముస్లిం సమాజాన్ని తప్పుదారి పట్టిస్తూ అనవసర రాద్ధాంతం చేస్తు పేద ముస్లింలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర తెలిపారు. శనివారం రోజున మానకొండూరు బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వక్ఫ్ సవరణ



చట్టంలో ఏ విషయంలో అన్యాయం జరిగిందో చెప్పకుండా, మొత్తం సవరణ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని కొందరు పనిగట్టుకుని రాద్ధాంతం చేసే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. పేద ముస్లింల ఆస్తులను దోచుకుని, వక్ఫ్ బోర్డు తో ఇన్నేళ్లు అన్ని విధాల ప్రయోజనం పొందిన వారికి సవరణ చట్టం మింగుడు పడటం లేదని , అందుకే సవరణ చట్టాన్నివ్యతిరేకిస్తున్నారన్నారు.భారతదేశంలో డిఫెన్స్ కు18 లక్షల ఎకరాలు, రైల్వే కు 12 లక్షల ఎకరాలు, వక్ఫ్ కు ప్రస్తుత లెక్కల ప్రకారం 9.4 లక్షల ఎకరాల భూమి కలిగి ఉన్నాయన్నారు. ఆర్మీ, రైల్వే తర్వాత దేశంలోనే అతిపెద్ద మూడవ భూ యజమానిగా ఉన్న వక్ఫ్ బోర్డు , లక్షల కోట్ల ఆస్తి ,సంపద కలిగి ఉండి ఇన్నేళ్లు ఎవరి ప్రయోజనాల కోసం పనిచేసిందనే విషయాన్ని గ్రహించాలన్నారు. 1954, 1995, 2013లలో దేశానికి ప్రధానులుగా పని చేసిన నెహ్రూ, పీవీ నరసింహారావు, మన్మోహన్ సింగ్ లు వక్ఫ్ కు సర్వ హక్కులు అధికారాలు కట్టబెట్టి , మత ఆస్తుల రక్షణ కోసం ఏకంగా ప్రత్యేక కోర్టును కూడా ఏర్పాటు చేశారని తెలిపారు. నాడు కాంగ్రెస్ వక్ఫ్ కి సర్వక్కులు దార పోయడం శాపంగా మారాయన్నారు. రిజిస్ట్రేషన్ యాక్ట్ ప్రకారం భూములు క్రయ, విక్రయాలు, గిఫ్ట్ డీడ్ లు చట్టబద్ధంగా జరగాలని చట్టం ఉంటే , వక్ఫ్ కు మాత్రం ఆ చట్టం వర్తించకుండా పోయిందన్నారు. చట్టం, న్యాయం, ఒకే రాజ్యాంగం ఉండాల్సిన దేశంలో వక్ఫ్ విషయంలో లేకపోవడం దారుణమన్నారు. ఒకసారి వక్ఫ్ వక్ఫ్ బోర్డు తమదే భూమి అని డిక్లేర్ చేసిన, గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చిన ఆ స్థలం వక్ఫ్ బోర్డుకి చెందుతుందన్నారు. చట్టబద్ధమైన డాక్యుమెంట్లు కలిగిన భూ యజమాల ఆస్తిని కూడా వక్ఫ్ బోర్డు తీసుకునే అధికారాలు ఉన్నాయని, డాక్యుమెంట్తో పని లేకుండా చెవిలో చెప్పిన కూడా డాక్యుమెంట్ అయ్యేస్థితి వక్ఫ్ కు అధికారం కల్పించారని, దీన్నిబట్టి పరిస్థితి ఎంత దారణమో అనే విషయాన్ని గ్రహించాలన్నారు. ప్రపంచంలో ఉన్న ఏ ముస్లిం దేశంలో కూడా వక్ఫ్ లాంటి చట్టం లేదనీ , కానీ కాంగ్రెస్ మైనార్టీ ఓటు బ్యాంకు రాజకీయం కోసం వక్ఫ్ బోర్డుకు సూపర్ పవర్స్ ఇచ్చి దేశంలోకి తీసుకువచ్చిందని పేర్కొన్నారు. దీంతో దేశంలో వక్ఫ్ ల్యాండ్ లు విపరీతంగా పెరిగిపోయాయని, ప్రతి గ్రామంలో వక్ఫ్ భూములు ఉన్నాయని తెలిపారు. అయితే ప్రస్తుతం ఈ వక్ఫ్ భూములు ఎవరి చేతిలో ఉన్నాయని విషయంపై, లక్షల కోట్ల విలువచేసే భూములు కలిగి , కోట్లాది రూపాయల ఆదాయం కలిగిన వక్ఫ్ బోర్డు వ్యవహారాలు సక్రమంగా లేకుండా, పాలన వ్యవస్థ బలహీనంగా ఉండి, ఎవరికి జవాబుదారీగా ఉండడం లేని కారణంగా కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ వ్యవస్థను క్రమబద్ధీకరించడానికి వీలుగా వక్ఫ్ పై (సవరణ) చట్టం 2025 ప్రవేశపెట్టిందన్నారు. వక్ఫ్ సవరణ బిల్లు ముస్లిం సమాజ ప్రయోజనాల కోసమేనని , సవరణ చట్టం ద్వారా అనేక లాభాలు ఉన్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా అవినీతిపరుల నుంచి ఆస్తులను రక్షించేందుకు , పారదర్శకత, డిజిటలైజేషన్ , అవినీతికి అడ్డుకట్ట, అక్రమార్కులపై చర్యల తో పాటు సాధికారత అంశాలకు ప్రాధాన్యమిస్తూ మోడీ ప్రభుత్వం వక్ఫ్ పై సవరణ (సంస్కరణ)లు చేపట్టిందన్నారు. అందులో భాగంగా వక్ఫ్ కి చెందిన ప్రతి అంగుళాన్ని డిజిటలీకరణ చేసి పారదర్శకంగా బోర్డును నిర్వహించే వ్యవస్థ తీసుకువచ్చిందన్నారు. కబ్జాకు గురైన వక్ఫ్ ఆస్తులను రక్షిస్తూ, కబ్జాదారుల భరతం పట్టే పని చేసిందన్నారు. వక్ఫ్ బోర్డులో జరుగుతున్న దోపిడీని అడ్డుకట్ట వేయడానికి చర్యలు తీసుకుంటూనే, ముస్లిం మహిళలకు బోర్డులో ప్రాతినిధ్యం కల్పించారని, కుటుంబ వక్ఫ్ లలో వారసత్వ హక్కులు లభించే విధంగా చట్టంలో మార్పులు జరిగాయని తెలిపారు. వక్ఫ్ పై సవరణలు చేపట్టి ఎన్నో ఏళ్ల నిరీక్షణకు మోదీ సర్కార్ తెరదించిందన్నారు.

# ఫైన్ లతో సరి..

- రెస్టారెంట్లు, బెకరీలపై అధికారుల దాడులు
- నాణ్యత లేని ఆహార పదార్థాలు లభ్యం
- లైసెన్సులు ఎందుకు రద్దు చేయరు
- తదుపరి చర్యలకు వెనుకడుతున్న అధికారులు

కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి

రామగుండం కార్పొరేషన్ లో కొన్ని రెస్టారెంట్లు, బెకరీలు నాణ్యత లేని ఆహార పదార్థాలు విక్రయిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఇటీవల కాలంలో తనిఖీలు చేపట్టి ఫైన్లతో సరిపెడుతున్నారు. రెండు మూడు సార్లు ఒకే రెస్టారెంట్ లో నాణ్యత లేని ఆహార పదార్థాలు గుర్తించినా.. ఎంతో కొంత ఫైన్ రూపంలో వసూలు చేయడం తప్ప తదుపరి చర్యలకు వెనుకాడడం పట్ల పలు అనుమానాలకు తావిస్తుంది. లక్షల్లో ఆర్జించే ఆదాయానికి వేల రూపాయల జరిమానా వేస్తే ఏ మూలకు సరిపోతుంది అన్న ప్రశ్నలు కూడా తలెత్తుతున్నాయి. 20 బిర్యానీలు అమ్ముకుంటే చాలు అధికారులు వేసే జరిమానా ఏపాటిదని రెస్టారెంట్ వాళ్ళు గుసగుసలాడుకుంటున్నారు. అంతే తప్ప ప్రజలకు నాణ్యమైన ఆహారాన్ని, శుభ్రతతో కూడిన వంట గదిలో వంటలు చేయాల్సింది పోయి మురికి కూపాల్లాంటి ప్రాంతాల్లో వంటలు చేయడంతో ప్రజలు అనారోగ్య బారిన పడుతున్న కూడా యాజమాన్యంలో ఎలాంటి స్వచ్ఛత భావం లేకపోవడం శోచనీయం అన్న వాదనలు కూడా వినవస్తున్నాయి. ఏదైనా తప్పు



జరుగుతే ట్రేడ్ లైసెన్స్ రద్దు చేస్తారని భయం ఉంటే తప్ప నాణ్యతలేని ఆహార పదార్థాల సప్లై కి పడదన్న వాదనలు వినవస్తున్నాయి. ఎప్పుడో ఒకసారి తీరికబడిగా ఉన్నప్పుడు మాత్రం అధికారులు తనిఖీలు చేయడం కాకుండా రోజువారి దిన చర్యలో భాగంగా ఒక కాల పట్టిక ప్రకారం రెండు మూడు రోజుల కోమారు రెస్టారెంట్లు బేకరీలు స్వీట్ హౌస్ లపై తనిఖీలు నిర్వహించాలని వినియోగదారులు కోరుతున్నారు.

**మిగితావి కనపడడం లేదా...**

కొన్ని రెస్టారెంట్లు, బెకరీలపై మాత్రమే తనిఖీలు చేస్తున్న అధికారులు.. పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న పెద్ద పెద్ద రెస్టారెంట్లు కనపడడం లేదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. తనిఖీ చేసిన వాటిని మాత్రమే మళ్ళీ మళ్ళీ తనిఖీ చేస్తూ.. పెద్ద వాటి జోలికి వెళ్లకపోవడం



పట్ల అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అన్ని రెస్టారెంట్లు, హెూటల్స్, బీకరీలు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్స్ లను తనిఖీ చేయాలని, వాటిల్లో ఏవైనా లోపాలు ఉంటే నోటీసులు ఇచ్చి సీజ్ చేయాలని ప్రజలు కోరుతున్నారు.

**శాన్వి ఫామిలీ రెస్టారెంట్ కు రూ.10 వేల జరిమానా..**

రామగుండం నగర పాలక సంస్థ ప్రజారోగ్య విభాగం అధికారులు శనివారం వివిధ చోట్ల తనిఖీలు నిర్వహించి నాణ్యత లేని ఆహార పదార్థాలు గుర్తించి ఎఫ్సిఐ క్రాస్ రోడ్ లో శాన్వి ఫామిలీ రెస్టారెంట్ కు రూ.10 వేలు, నిషేధిత ప్లాస్టిక్ వినియోగిస్తున్న చంద్రబాబు కాలనీలోని దేవేందర్ కిరాణా దుకాణానికి రూ.2 వేల జరిమానా విధించారు. ఈ తనిఖీలలో సానిటరీ ఇన్స్పెక్టర్ కిరణ్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్, ఎంఐఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ లో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత,నిర్మాణ సన్నాహక సమావేశం...



కరపత్రం ప్రతినిధి ప్రతినిధి హుజురాబాద్ మే 3

- కార్యకర్తలను కాపడుకుంటాం..
- కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు..
- హాజరైన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పరిశీలకులు నమిండ్ల శ్రీనివాస్,రఘునాథ్ రెడ్డి,నియోజకవర్గ భాద్యుడు ప్రణవ్.

పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తను గుండెల్లో పెట్టుకొని చూసుకుంటామని రాబోయే రోజుల్లో ప్రతి కార్యకర్తకి సముచిత స్థానం కల్పిస్తామని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పరిశీలకులుగా వచ్చిన నమిండ్ల శ్రీనివాస్,రఘునాథ్ రెడ్డి తెలిపారు.శనివారం రోజున హుజురాబాద్ పట్టణంలోని సాయి రూప గార్డెన్స్ లో హుజరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అధ్యక్షతన నిర్వహించిన పార్టీ నిర్మాణ,సంస్థాగత సమావేశానికి వారు హాజరయ్యారు.అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణప్రదేశ్ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్,పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఆదేశాల మేరకు నియోజకవర్గ స్థాయిలో ఈ సమావేశాలు నిర్వహిస్తున్నామని,కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తుందని పార్టీని నిర్మాణ పరంగా ఏ విధంగా అభివృద్ధి చేయాలి,సంస్థాగతంగా ఎలాంటి చర్యలు తీసుకోవాలో కార్యకర్తలకు వివరించారు.గడచిన కాలంలో ఎంపీ,ఎమ్మెల్సీ ఎన్నికల్లో హుజురాబాద్ నియోజకవర్గ కార్యకర్తల కృషి ఫలితంగా మంచి ఫలితాలు సాధిస్తుందని ఇదే విధానాన్ని కొనసాగిస్తూ కార్యకర్తలు మరింత కష్టపడి పార్టీ అభివృద్ధి కృషి చేయాలని ప్రణవ్ కోరారు.ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు పత్తి కృష్ణారెడ్డి,భగవాన్ రెడ్డి,అన్ని మండలాల అధ్యక్షులు,పట్టణ అధ్యక్షులు,మహిళా పట్టణ,మండల అధ్యక్షురాలు,మార్కెట్ కమిటీ చైర్మన్లు,డైరెక్టర్లు,ఇళ్ళంధకుంట,హా నుమాన్ దేవాలయాల చైర్మన్లు,డైరెక్టర్లు,సొసైటీ చైర్మెన్లు,యూత్ కాంగ్రెస్,ఎన్ఎస్యుఐ,బ్లాక్ కాంగ్రెస్,కాంగ్రెస్ సేవాదళ్,సోషల్ మీడియా ఇంచార్జిలు,అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చట్ట వ్యతిరేక కార్యకలాపాల పాల్పడితే సహించం

- ఏసీపీ ఏం.రమేశ్
- హత్యయత్నం కేసులో నిందితుల అరెస్ట్

కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి

గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ని ప్రశాంత్ నగర్ లో చీమల తిరుపతిపై దాడి కేసులో నిందితుల అరెస్ట్ వివరాలను గోదావరిఖని ఏసీపీ ఏం.రమేశ్ పత్రిక సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. ఈ నెల 2న ప్రశాంత్ నగర్ లో చీమల తిరుపతి అనే వ్యక్తిపై దాడికి పాల్పడి పారిపోగా అట్టి నిందితులను పట్టుకోవడం కోసం సిపి, డీసీపీ ఆదేశాల మేరకు ఏసీపీ ఏం.రమేశ్, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డితో ప్రత్యేక టీమ్ లను ఏర్పాటు చేసి నిందితులను పట్టునుకొనే క్రమంలో శనివారం గోదావరి నది వద్ద గల సమ్మక్క సారాలమ్మ గద్దెల వద్ద ఉన్నారనే నమ్మదగిన సమాచారం మేరకు ఏసిపి, సీఐ సిబ్బందితో అక్కడకు వెళ్లారు. పోలీసులను చూసి బైక్ పై పారిపోవడానికి ప్రయత్నం చేస్తున్న రాజశేఖర్, రాకేశ్ అనే నిందితులను అదుపులోకి తీసుకోని వారిని ప్రశ్నించగా, ముగ్గరికీ నేర చరిత్ర కలదని, వీరు ముగ్గురు 2021లో ప్రశాంత్ నగర్ కు చెందిన బండారి మొగిలి హత్య కేసులో నిందితులమని,





జైలుకు వెళ్లి బెయిల్ పై విడుదల అయ్యామని, కేసు ట్రయల్ కు వస్తోందన్నారు. దీంతో ప్రధాన నిందితుడి తిరుపతి వద్దకు వెళ్లి కేసు రాజీ పడదామని మిగతా రాజశేఖర్, రాకేశ్ లను అడగగా కేసు కొట్టుడుపోతుందని, కేసు రాజీ అవసరం లేదని తిరుపతి రాజీకి ఒప్పుకోలేదు. ఈ విషయంలో ముగ్గరి మధ్య విభేదాలు ఏర్పడ్డాయి. గత మూడు రోజుల నుండి మాట్లాడదామని పిలిచిన తిరుపతి స్పందించకపోవడం, ఇట్టి కేసులో శిక్ష పడితే మా జీవితం నాశనం అవుతుందని, కుటుంబం ఇబ్బందులు పడతాయని తెలిపిన తిరుపతి రాజీకి ఒప్పుకోకపోవడం జరిగింది. తిరుపతిని హత్య చేస్తే గతంలోని హత్య కేసు నుండి తప్పించుకోవచ్చు అనే ఆలోచనతో ఈక్రమంలో శుక్రవారం తిరుపతి నడుపుతున్న ఎస్ఎం ఆన్లైన్ సెంటర్ వద్ద కు వచ్చి తిరుపతిపై కత్తులతో దాడి చేశామని తెలిపారు. వెంటనే నిందితులను పోలీస్ స్టేషన్ తరలించి అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపడం జరుగుతుందని ఏసీపీ తెలిపారు. నిందితులు చెప్పిన సమాచారం ప్రకారం పంచుల సమక్షంలో వాబు దాచిన ప్రదేశం నుండి రక్తపు మరకలు ఉన్న బట్టలు, దాడికి ఉపయోగించిన కత్తులను స్వాధీనం చేసుకోవడం జరిగింది. ప్రజా జీవనానికి ,ప్రశాంతమైన వాతావరణంకు భంగం కలిగే విధంగా గొడవలు చేయడం, దాడులు, దౌర్జన్యాలు, రౌడీయిజాన్ని సహించేది లేదని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే వారు ఎంతటి వారైనా కఠిన చర్యలుతీసుకుంటామని, చట్టపరమైన కఠినంగా గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్ హెచ్చరించారు.

## సిసి రోడ్డు నిర్మాణం కోసం భూమిపూజ



రోడ్డు పనులు ప్రారంభిస్తున్న బిఆర్ఎస్ నాయకులు

అంకతి భరత్, జర్నలిస్ట్ మెట్టుపల్లి

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలో శనివారం నడిమి వాడక ట్టు మున్నూరు కాపు సంఘం ప్రాంతంలో నిర్మాణం చేస్తున్న సిసి రోడ్డు కు బిఆర్ఎస్ నాయకులు సున్నం సత్యం, మాజీ ఉపసర్పంచ్ అసతి పెద్ద రాజం లు భుమిపుజ చేసి పనులు ప్రారంబించారు.కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల డాక్టర్ సంజయ్ మంజూరు చేసిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ నిధులు 4 లక్షల రూపాయల మంజూరు తో పనులు చేస్తున్నట్లు నాయకులు తెలిపారు.ఈకార్యక్రమంలో మాలేపు రమేష్,సున్నం రమేష్ ,మాలేపు శంకర్, భోనగిరి రాజరెడ్డి, మాలేపు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# దేశ చరిత్రలో సన్నబియ్యం పథకం ఒక చరిత్రాత్మక నిర్ణయం

- హైదరాబాద్ జిల్లాలో 2రోజుల్లోనే 30 శాతం సన్న బియ్యం పంపిణీ
- కొత్త రేషన్ కార్డులకు త్వరలో సర్వే నిర్వహిస్తాం
- అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు జారీ చేస్తాం
- గోదాముల నిర్మాణానికి ప్రతిపాదనలు అందించాలి
- క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటించాలి
- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- జిల్లా కలెక్టర్ తో కలిసి సన్న బియ్యం పంపిణీ పై
- సమీక్షించిన మంత్రి



కరుణాకర్ మల్లిగారి,కరపత్రం ప్రతినిధి

దేశ చరిత్రలో సన్న బియ్యం పథకం ఒక చరిత్రాత్మకంగా నిలిచిపోతుందని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం పౌర సరఫరాల శాఖ అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి, సివిల్ సప్లై కమిషనర్ డి ఎస్ చౌహన్, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సన్న బియ్యం పంపిణీలో ఎక్కడ కూడా రాజీపడొద్దు అని ప్రభుత్వం బియ్యం పథకానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని మంత్రి అధికారులకు సూచించారు. హైదరాబాద్ జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉన్నందున సన్న బియ్యం కార్యక్రమం అందించలేకపోయామని సందర్భంగా గుర్తు చేశారు. సివిల్ సప్లై అధికారులందరూ అన్ని పాయింట్లలో నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని ఇక్కడ కూడా సమస్యలు ఉత్పన్నం కాకుండా సాఫీగా సాగే విధంగా పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సిబ్బంది కొరత ఉన్నందున పోస్టులను భర్తీ చేయటం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 653 రేషన్ షాప్ లలో తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్న బియ్యం అందాలని పేదల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. జిల్లాలోని 14,500 మెట్రిక్ టన్నులకు పైగా సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని ఇప్పటివరకు జిల్లాలో 2రోజుల్లోనే 30% కు పైగా సన్నబియాన్ని అందించామని పేర్కొన్నారు.

హైదరాబాద్ జిల్లాలో సరిపడా ప్రభుత్వ గోదాములను లేకపోవడంతో ప్రభుత్వ స్థలాల్లో గోదాములు ఏర్పాటుకై ప్రతిపాదనలు అందించాలని సివిల్ సప్లై అధికారులను మంత్రి ఆదేశించారు. హైదరాబాద్ లో 2 రోజుల నుండి రేషన్ షాప్ ల నుండి లబ్ధిదారులు సన్న బియ్యం తీసుకు వెళ్తూ తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని మంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు.

మేయర్ గద్వాల విజయలక్ష్మి మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎన్నో మంచి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కొత్త రేషన్ కార్డుల ప్రక్రియలో జిహెచ్ఎంసి నుండి సిబ్బంది సహకారం పౌర సరఫరాల శాఖకు అందించడం జరుగుతుందని స్పష్టం చేశారు.

రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ డి ఎస్ చౌహాన్ మాట్లాడుతూ సన్న బియ్యం పథకం పేదలకు వరంగా ఆయన అభివర్ణించారు. దేశ చరిత్రలోనే కొత్త అధ్యాయానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టడం సంతోషదాయకమని అర్హులైన ప్రతి పేదవాడికి లబ్ధి చేకూర్చే విధంగా ఉన్నాయని ఈ సందర్భంగా అన్ని రేషన్ షాపులలో సన్న బియ్యం ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని సివిల్ సప్లై అధికారులను,సిబ్బందిని ఆదేశించారు.

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జిల్లా లో 653 రేషన్ షాప్ లలో 6లక్షల 39 వేల మంది రేషన్ కార్డు హోల్డర్స్ ఉన్నారని ఇప్పటివరకు 30 శాతం పైగా సన్న బియ్యం పంపిణీ చేపట్టడం జరిగిందని అన్నారు. ఉన్నటువంటి గోదాములతో పాటు మరి కొన్ని గోదాములు అవసరం ఉన్నదని ప్రభుత్వ భూములలో గోదాములు చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అన్ని రేషన్ షాప్ లలో అధికారులు సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నట్లు కలెక్టర్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ ముకుంద రెడ్డి, జిహెచ్ఎంసి అదనపు కమిషనర్ చంద్రకాంత్, జిల్లా సివిల్ సప్లై అధికారి రమేష్, ఆర్డీవోలు రామకృష్ణ, సాయిరాం, డిటి లు, ఏఎస్ఓ లు,ఇన్స్పెక్టర్లు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంక్షేమ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## హైదరాబాద్ కలెక్టరేట్ లో సన్న బియ్యం పంపిణీ హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షా సమావేశం

సమావేశంలో పాల్గొన్న సివిల్ సప్లై కమిషనర్ చౌహన్ ,జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయ లక్ష్మి,హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురశెట్టి, ఖైరతాబాద్ కార్పొరేటర్ విజయ లక్ష్మి ,సివిల్ సప్లయి అధికారులు

మంత్రి పొన్నం ప్రభాకర్

కరుణాకర్ మల్లిగారి,కరపత్రం ప్రతినిధి

ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిందన్నారు

ప్రతి ఒక్కరు సన్న బియ్యం తినాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం ప్రారంభించాం

రాష్ట్ర వ్యాప్తంగా సన్న బియ్యం పథకం ఉగాది రోజు ప్రారంభం కాగా హైదరాబాద లో ఎన్నికల కోడ్ వలన నెల రోజులు ఆలస్యంగా ప్రారంభం అయిందన్నారు

ఇప్పటికే హైదరాబాద్ లో 20 శాతం సన్న బియ్యం పంపిణీ పూర్తయింది

సన్న బియ్యం పంపిణీ లో ఎక్కడైనా సమస్యలు వస్తె అధికారుల దృష్టికి తీసుకురండని

దొడ్డు బియ్యం పంపిణీ సమయంలో బియ్యం లబ్ధిదారుడు తీసుకోక పక్కదారి పట్టేవి.

ఈ బియ్యం బయట కొనుక్కుంటే 60 రూపాయలు కేజి వస్తాయని

గ్రామాల్లో మూడు పూటల అన్నం తింటారు..హైదరాబాద్ ప్రాంతాల్లో బిన్నంగా ఉంటుంది

గతంలో దొడ్డు బియ్యం రీసైక్లింగ్ జరుగుతుందనే పిర్యాదులు వచ్చేవిఅని

200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 కి గ్యాస్,మహిళలకు ఆర్టీసీ బస్సు లో ఉచిత ప్రయాణం ,ఆరోగ్య శ్రీ 10 లక్షలకు పెంచుకున్నాంఅన్నారు

సన్న వడ్ల కు 500 బోనస్ ఇస్తున్నాం.. అందువల్ల పక్క రాష్ట్రాల నుండి కూడా లారీలు ఇక్కడికి వస్తున్నాయని కంప్లైంట్ వచ్చాయి

సన్న బియ్యం పంపిణీ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందన్నారు

రాజీవ్ యువ వికాసం ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాంఅని

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరం లోపు 69 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం

ఆర్టీసీ లో 3 వేలకు పైగా ఉద్యోగాలు భర్తీ చేస్తున్నాం..ఆర్థిక ఇబ్బందులు ఉన్న అన్ని కార్యక్రమాలు చేస్తున్నాం

క్షేత్ర స్థాయిలో ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలు విస్తృత ప్రచారం కల్పించాలని

నియోజకవర్గానికి 3500 ఇళ్లు మంజూరు అయ్యాయి.. లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందన్నారు

కొత్త రేషన్ కార్డులు వస్తున్నాయని

సన్న బియ్యం పేదలకు అత్యంత ఉపయోగపడే వినియోగించుకునే పథకం

సన్న బియ్యం పంపిణీ వల్ల ప్రతి ఒక్కరు సంతోషంగా ఉన్నారు

సన్న బియ్యం పంపిణీ లో ఇబ్బందులు లేకుండా పర్యవేక్షణ జరుగుతుందన్నారు

## సిపిఐ శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం



కరుణాకర్ మల్లిగారి,కరపత్రం ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నూతనంగా నియమితులైన కృష్ణారావు గారిని శనివారం రోజున తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో కలిసి వారిని అభినందిస్తున్న సిపిఐ శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం మరియు సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకటరెడ్డి.

## జలమండలిపై పురపాలక శాఖ సెక్రటరీ ఇలంబర్తి సమీక్ష

కిరణ్ చిట్యాల,కరపత్రం ప్రతినిధి



జలమండలిలో పురోగతిలో ఉన్న ప్రాజెక్టులు, మంచినీటి సరఫరా మురుగునీటి వ్యవస్థ నిర్వహణపై రానున్న మూడు సంవత్సరాలను లక్ష్యంగా చేసుకుని చేపట్టాల్సిన కార్యాచరణపై పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ కార్యదర్శి ఇలంబర్తి సమీక్ష నిర్వహించారు. ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో శనివారం జరిగిన ఈ సమీక్షా సమావేశానికి ఎండీ అశోక్ రెడ్డితో పాటు, ఈడీ మయాంక్ మిట్టల్, డైరెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఎండీ అశోక్ రెడ్డి.. జలమండలిలో పురోగతిలో ఉన్న వివిధ ప్రాజెక్టులు, బోర్డులోని వివిధ విభాగాలు వాటి పనితీరు, నగరానికి నీటి సరఫరా, ఎస్టీపీలు, మురుగు శుద్ధి నిర్వహణతో పాటు.. భవిష్యత్తు ప్రణాళికలు, ప్రాజెక్టుల గురించి వారికి వివరించారు.

అలాగే జలమండలిలో చేపట్టిన వివిధ సంస్కరణలు, రెవెన్యూ, ఐటీ, ట్యాంకర్ బుకింగ్– డెలివరీ, మెట్రో కస్టమర్ కేర్, స్కాడా సిస్టం, పని చేసే ప్రాంతాల్లో కార్మికుల కోసం జలమండలి చేపట్టే రక్షణ చర్యలతో పాటు.. ఇప్పటి దాకా చేపట్టిన ప్రాజెక్టులు కృష్ణా, గోదావరి, హడ్కో రిజర్వాయర్లు, ఓఆర్ఆర్ ఫేజ్– 1, 2 ప్రాజెక్టులు, ముగురు శుద్ధి కోసం చేసే ఎస్టీపీల ప్రాజెక్టుల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.

ఈ సమీక్షంలో సెక్రటరీ ఇలంబర్తి.. రానున్న మూడు నెలలు.. సంవత్సరంలో జలమండలి చేపట్టే వివిధ ప్రాజెక్టులు, తాగునీరు, సీవరేజ్ నిర్వహణపై కార్యాచరణ రూపొందించాలని సూచించారు. అలాగే జలమండలి వేసవి కార్యాచరణపై చర్చించిన సెక్రటరీ నగరంలో టాంకర్ బుకింగ్, డెలివరీల సరళి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ డైరెక్టర్లు సుదర్శన్, శ్రీధర్, ఫైనాన్స్ డైరెక్టర్ పద్మావతి, పర్సనల్ డైరెక్టర్ మహ్మద్ అబ్దుల్ ఖాదర్, సీజీఎంలు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యూచర్ సిటీలో “ఈ - సిటీ”

వేయి ఎకరాల్లో ప్రత్యేకంగా అభివృద్ధి

రాష్ట్రంలో సిరా నెట్ వర్క్స్, ఎల్ సీజీసీ రెజల్యూట్ గ్రూప్ రూ.300 కోట్ల పెట్టుబడి

2500 మంది యువతకు ఉపాధి

రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు

కిరణ్ చిట్యాల,కరపత్రం ప్రతినిధి



రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న “ఫ్యూచర్ సిటీ”లో వేయి ఎకరాల్లో ప్రత్యేకంగా “ఎలెక్ట్రానిక్ సిటీ(ఈ సిటీ)ని అభివృద్ధి చేయనున్నట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు.

రాష్ట్రంలో సయుక్తంగా రూ.300 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చిన టెలికాం ఉత్పత్తుల సంస్థలు సిరా నెట్ వర్క్స్(తైవాన్), ఎల్ సీజీసీ రెజల్యూట్ గ్రూప్(తెలంగాణ) ప్రతినిధులతో ఆయన శనివారం సచివాలయంలో సమావేశమయ్యారు. ఎలెక్ట్రానిక్ పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఈ సందర్భంగా మంత్రి వారికి వివరించారు. ఈ తరహా పరిశ్రమలు ఏర్పాటులో పారిశ్రామికవేత్తలకు ఇబ్బందులు కలగకుండా సంబంధిత అధికారులతో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ను ఏర్పాటు చేస్తామన్నారు.

టైర్ –2, టైర్ –3 నగరాలు, పట్టణాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చే పారిశ్రామికవేత్తలకు ప్రత్యేక ప్రోత్సాహకాలిస్తామన్నారు.

ఆయా ప్రాంతాల్లో వారి అవసరాలకు అనుగుణంగా అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తామన్నారు.

తెలంగాణ అభివృద్ధిలో భాగస్వామ్యయ్యేందుకు ముందుకొచ్చిన సిరా నెట్ వర్క్స్, ఎల్ సీజీసీ రెజల్యూట్ గ్రూప్ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం తరఫున అన్ని రకాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

సుమారు 10 ఎకరాల్లో ఏర్పాటు చేయబోయే ఈ పరిశ్రమ ద్వారా 2500 మంది యువతకు ఉద్యోగాలు వస్తాయన్నారు. ఇక్కడ 5జీ నెట్ వర్క్స్ , మల్టీ లేయర్ నెట్వర్కింగ్ సొల్యూషన్స్, సర్వర్స్ తదితర టెలికాం ఉత్పత్తులను తయారు చేస్తారన్నారు. ఈ పెట్టుబడితో ఇండో తైవాన్ మధ్య సత్సంబంధాలు మరింత బలోపేతం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. సమావేశంలో టీజీఐసీసీ సీఈవో మధుసూదన్, టీ ఫైబర్ ఎండీ వేణు ప్రసాద్, సిరా నెట్వర్క్స్ ప్రతినిధులు చుయాన్, జాయ్ భట్టాచార్య, డౌగియాస్, ఎల్ సీజీసీ రెజల్యూట్ గ్రూప్ నుంచి రణ్వీందర్ సింగ్, గీతాంజలి సభర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలి



కిరణ్ చిట్యాల,కరపత్రం ప్రతినిధి

తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సంగం రాష్ట్ర ప్రతినిధి బృందం ఈరోజు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ గారిని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.సిఎస్ గా కొత్తగా బాధ్యతలు తీసుకున్న రామకృష్ణ గారికి పుష్పగుచ్చమిచ్చి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సబ్బు రాజమౌళి మాట్లాడుతూ రాష్ట్రంలో పర్యాటక రంగంలో గత 23 సంవత్సరాల నుండి కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ పద్ధతిలో ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారని వారందరి ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని కోరినట్లు ఆయన తెలిపారు. ఉద్యోగుల క్రమబద్ధీకరణ పై ముఖ్యమంత్రితో మాట్లాడతానని సిఎస్ హామీ ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, చాలా కాలం నుంచి పనిచేస్తున్న ఉద్యోగస్తులకు ప్రమోషన్ కల్పించాలని వాడు కోరినట్లు సబ్ రాజమౌళి తెలిపారు. కలిసిన వారిలో రమేష్, చిత్తరంజన్ మనోజ్ తదితరులు ఉన్నారు.

## టీఎస్ఆర్టీసీ వారి లాజిస్టిక్స్ ( కొరియర్, పార్సిల్స్, కార్గో ) కేంద్రాన్ని ప్రారంభం

కరుణాకర్ మల్లిగారి,కరపత్రం ప్రతినిధి



మణికొండ మున్సిపాలిటీ మర్రిచెట్టు కూడలిలో ఉన్న బస్టాప్ వద్ద టీఎస్ఆర్టీసీ వారి లాజిస్టిక్స్ ( కొరియర్, పార్సిల్స్, కార్గో ) కేంద్రాన్ని శనివారం రోజున ప్రారంభించిన రాజేంద్రనగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మణికొండ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్ గారు వారితోపాటు ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి మాజీ కౌన్సిలర్లు లక్ష్మీనారాయణ, పురుషోత్తం, మరియు ఇతర స్థానిక నాయకులు రవికాంత్ రెడ్డి, కిరణ్ కుమార్, ముత్యాలు, అహ్మద్ షా ఖాన్, రాజేష్, శ్రీనివాస్, రాఘవ రెడ్డి, ఇందిరా, ఆనంద్, మధు మరియు ఆర్టీసీ అధికారులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

కస్తూరి నరేందర్ గారు మాట్లాడుతూ మణికొండ మున్సిపాలిటీ ప్రజలందరూ ఆర్టీసీ వారిచే ప్రారంభమైన ఈ పార్సిల్ మరియు కొరియర్ సదుపాయాన్ని వినియోగించుకోవాలని కోరారు.

## మోడల్ పాలసీస్ ఫర్ అర్బన్ సస్టైనబులిటి

మోడల్ పాలసీస్ ఫర్ అర్బన్ సస్టైనబులిటి అంశంపై వియత్నంలోని నామ్ డాంగ్ లో జరిగిన అంతర్జాతీయ స్థాయి మూడో రోజు శిక్షణా కార్యక్రమంలో వివిధ దేశాల ప్రతినిధులతో కలిసి పాల్గొన్న ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూర్ వెంకట్, బూస అనులేఖ.హైదరాబాద్ మే 03 జన తెలంగాణ, ఐదు రోజుల పాటు జరుగుతున్న ఈ అంతర్జాతీయ స్థాయి శిక్షణా కార్యక్రమంలో 13 దేశాల నుంచి యువ ప్రతినిధులు పాల్గొన్నారు. భారత్ నుంచి ప్రతినిధులుగా ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూర్ వెంకట్, బూస అనులేఖ పాల్గొన్నారు.

## ప్రభుత్వం అమలు చేస్తున్న హామీలు, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

మహేందర్ కూరపాటి, కరపత్రం ప్రతినిధి



రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన రామకృష్ణారావు గారు శనివారం డా.బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఎస్‌కు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి... ప్రభుత్వ ప్రాథమ్యాలకు అనుగుణంగా పనిచేసేలా రాష్ట్ర యంత్రాంగాన్ని ముందుకు నడిపించాలని కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న హామీలు, సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో అర్హులందరికీ చేర్చేలా ముందుకెళ్లాలని సీఎస్‌కు సూచించారు.

## చేనేత కాటన్ అండ్ సిల్క్ ఎక్స్పో

మహేందర్ కూరపాటి, కరపత్రం ప్రతినిధి

శ్రీ సాయి చేనేత కాటన్ అండ్ సిల్క్ ఎక్స్పో సెక్రటరీ పద్మజ గారి ఆధ్వర్యంలో



శనివారం రోజున హైదరాబాద్ %చీ=% స్టేడియంలో నెలకొల్పిన ఎక్స్పోను ముఖ్యఅతిథిగా పాల్గొని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎక్స్పోలో ఏర్పాటు చేసిన 120 స్టాల్స్ ను సందర్శించారు.సందర్భంగా పటేల్ రమేష్ రెడ్డి గారు మాట్లాడుతూ... చేనేత వస్త్రాలను ఆదరించి వారికి అండగా నిలబడతామని అన్నారు. మన దేశంలో అనథిగా వస్తున్న చేనేత వస్త్ర ఆదరణ కొనసాగించాలని సూచించారు. భవిష్యత్తులో చేనేత వస్త్రాల ఉత్పత్తి అమ్మకంలో మహిళలు లాభదాయకంగా రావాలని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ శ్రీ పటేల్ రమేష్ రెడ్డి ఆకాంక్షించారు.